నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

సోమవారం 20 నవంబర్ 2023 | SIDDIPET | పేజీలు : 12
MONDAY, NOVEMBER 20, 2023 | | PAGES



సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావుకు మద్దతు పత్రం అందజేస్తున్న తెలంగాణ రాష్ట్ర గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు

## గురుకులాలు పెంచి మంచి విద్యనందిస్తున్నాం..

- తెలంగాణను అన్నపూర్ణగా మార్చినం
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- సిద్దిపేటలో తెలంగాణ గురుకుల పేరెంట్స్ ఆత్మీయ సమ్మేళనం
- బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించిన అసోసియేషన్

**గురుకులాల సంఖ్యను పెంచి మంచి విద్యను** అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ గురుకుల పేరెంట్స్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ దవాఖానల్లో వసతులు కల్పించి కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దామన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి ఐదేండ్లలోనే వ్యవసాయం, కరెంట్, సాగు, తాగునీటి సమస్యలపై దృష్టిసారించి పరిష్కరించినట్లు తెలిపారు. నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు 290 ఉన్న గురుకులాలను ముఖ్యమంత్రి కేసీఆర్ 1000కి పెంచారని గుర్తుచేశారు. సీఎం తెలంగాణను అన్నపూర్ణగా మార్చారన్నారు. గురుకులాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నామని చెప్పారు. – సిద్దిపేట, నవంబర్ 19

12



హాజరైన తెలంగాణ రాష్ట్ర గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు





10 హెచ్‌పీ మోటర్లు వాడాలంటున్న రేవంత్‌రెడ్డి

## కరెంట్ జోలికొస్తే షాకిస్తాం!

### పీసీసీ అధ్యక్షుడి వ్యాఖ్యలపై రైతుల మండిపాటు

- వ్యవసాయంపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని రైతుల ధ్వజం
- అహంకార పూరిత వ్యాఖ్యలు మానుకోవాలని హితవు
- చిన్న, సన్నకారు రైతులపై భారం మోపే కుట్రలని ఆవేదన
- సీఎం కేసీఆర్ విజన్‌తో విద్యుత్ రంగం బలోపేతం
- నాటికి నేటికీ జమీన్ ఆస్మాన్ ఫరక్
- 24/7 నిరంతర కరెంట్‌తో హ్యాపీగా పల్లెలు, పట్టణాలు
- జిల్లాలో విద్యుత్ మీద రూ. 4104.08 కోట్లు ఖర్చు

**వ్యవసాయానికి బీఆర్ఎస్ ప్రభుత్వం** ఇస్తున్న 24గంటల ఉచిత కరెంట్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న అడ్డగోలు వ్యాఖ్యలపై జిల్లా రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. కనీసం అవగాహన లేకుండా రేవంత్‌రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నాడని రైతులు విమర్శిస్తున్నారు. ముందు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలన్న రేవంత్‌రెడ్డి.. దాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరో కొత్త పల్లవి అందుకున్నారు. ప్రస్తుత వ్యవసాయ రంగంలో సాధ్యమే కానీ 10 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటర్లు వాడితే మూడు గంటలు చాలదా అని మరో ట్విస్టును ఆయన ముందుకు తెచ్చారు. మూడు గంటల కరెంట్ ఎలా సరిపోతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులు 10హెచ్‌పీ మోటర్ల భారం ఎలా భరిస్తారని నిలదీస్తున్నారు. సమైక్య పాలనలో అరకొర కరెంట్‌తో ఇక్కట్లు పడ్డ ప్రజలకు ఇవాళ ఆ ఇబ్బందులు తొలిగాయి. కేసీఆర్ విద్యుత్ రంగంలో చేపట్టిన సంస్కరణలతో నాణ్యమైన కరెంట్ అందుతున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్‌తో స్వరాష్ట్రంలో విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయి. జిల్లాలో విద్యుత్ మీదనే రాష్ట్ర ప్రభుత్వం రూ. 4104.08 కోట్లు ఖర్చు చేసింది. జిల్లాలో అన్నిరకాల విద్యుత్ కనెక్షన్లు 5,51,427 ఉండగా, వీటిలో 3,34,171 డొమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయి.

– సిద్దిపేట, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్య పేజీల్లో..

### ఆశీర్వదించండి

3

- అభివృద్ధి చేశాం.. అండగా ఉన్నాం
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల
- కోహెడ మండలంలో ఎన్నికల ప్రచారం

## ఉచిత వైద్యం చేయిస్తా..

- సేవ చేసేందుకు వచ్చా.. ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో జోరుగా ఎన్నికల ప్రచారం
- లెమన్ టీ తాగి ప్రజలతో మమేకం
- పెద్దఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

**జనగామ నియోజకవర్గ ప్రజలకు** నీలిమా దవాఖానలో ఉచితంగా వైద్యసేవలు అందిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు బీడీ కాలనీలో ఆదివారం ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. ప్రజాసేవ చేసేందుకు వచ్చానని, తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు.

– చేర్యాల, నవంబర్19

9



చేర్యాల మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు బీడీకాలనీలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## ప్రతిపక్షాలను నమ్మితే కారు చీకట్లే

- హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ పక్కా
- బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే
- దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపుఖాయం
- దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత
- అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

12



ఖాజీపూర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత